శ్రీ రామచంద్ర మిషన్ ®

ECHOES ఇండియా

న్యూస్ లెటర్

## మాస్టరు గారి గురించిన విశేషాలు



### సంపాదకుడి మాట

మన ప్రియతమ మాస్టరు చారీజీ భౌతిక వియోగమును సహించడాన్ని అలవాటు చేసుకుంటూనే, ఆయన ఆధ్యాత్మిక వారసుడు గౌరవనీయులైన కమలేష్ గారిని తెలుసుకొనే క్రమవ ములో కూడా ఉన్నాము. ఆయన తన పని యొక్క గతి క్రమవ ును ఏర్పరచుకుంటూనే, అభ్యాసులు తమ సాధనను చేసుకుంటూనే, తనను సమీపించే పద్ధతిలోను, అభ్యాసుల్ను మిషను కొరకు పనిచేయుటలో మార్పులను చేయటంలో సమయాన్ని వృధాచేయలేదు. సహజసందేశ్‌లో మనకు ఆయన చేస్తున్న సూచనలు మనకు స్పష్టతతోపాటు మిషన్ భవిష్యత్ గురించి ఆయన ప్రణాళికలను సూచిస్తున్నవి. ఆయన ఫ్రాన్సు సందర్శన మరియు న్యూజెర్సీ సమావేశాలు మిషన్ పనిచేసే పద్ధతిలో ఇప్పటికే మార్పులు తెచ్చినవి. ఈ న్యూస్ లెటర్ సంచికలో ఆయన ఈ ప్రయాణపు విశేషాలను, ఆయన న్యూజెర్సీలో చేసిన ప్రసంగాలను మీ ముందుకు తెస్తున్నాము.

## మోంట్‌పిల్లర్, ఫ్రాన్స్ – 7 జనవరి 2015

జనవరి 1 వ తేదీన ఏ మాత్రం ఊహించని వార్త తెలిసిన స్థానికులైన అభ్యాసులు, మాస్టరు గారిని ఆహ్వానించడానికి వీలైనంత మంది అభ్యాసులు అక్కడికి త్వరగా చేరుకోవడానికి కృషి చేశారు. 24 గంటల తర్వాత ఫ్రాన్స్ మరియు ఇతర పొరుగు దేశాలనుండి వచ్చిన 800 అభ్యాసులు సమావేశమవడానికి ఒక వేదిక సిద్ధమైంది.

మూడు సత్సంగాలలో మొదటి సత్సంగ్‌ని ఉదయం 7:30 కు ప్రార్థనాపూర్వకమైన వాతావరణములో కమలేష్ మాస్టర్ గారు నిర్వహించారు. మనకు మార్గదర్శనము కొరకై ఆయన ఈవిధంగా చెప్పారు:

"....కావున మీరు మీ అనుభూతిని నియంత్రించుకోకండి. మాస్టరు గారి గురించిన జ్ఞాపకాలు ఒకసారి సంతోషాన్ని కలిగిస్తే సంతోషించండి. ఒక సారి ఆయన భౌతికంగా లేకపోవటము బాధకలిగిస్తే రెండు కన్నీటి చుక్కలు రాల్చడము సరియైనదే. వే దనాపూరితమైన, కృతజ్ఞతాపూర్వకమైన, సంతోషభరితమైన హృదయాలతో మనము ఆయనను ఎప్పుడూ గుర్తుంచుకోవచ్చును. ఇప్పుడు ఆయన మనకు అందుబాటులో మన ఉనికిలో కలసిపోయి ఉన్నారు. ఇప్పుడు మనము చేయవలసిందంతా మనము ఆయనలో ఎలా లీనము కావాలని చేసే ప్రయత్నమే. ఇది మనందరి పైన ఆధారపడి ఉంటుంది. ఆయనతో మమేకమైన స్థితిని మనమందరమూ ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పొందాలని నేను ప్రార్థిస్తాను. విశ్వవ్యాప్తమైన ఆయన ఉనికిలో మనము పూర్తిగా లీనమై ఉండగలిగి–తరచూ వినే 'పరమాత్మతో సంపూర్ణలయావ స్థ'స్థితిలో ఉండకలగటమే–బాబూజీగారు, మాస్టరుగారు, సహజవ ార్గ పరంపర కోరుకొంటున్నది. ప్రార్థనాపూర్వకంగా–మీకందరికీ వ ాకృతజ్ఞతలు."

అంత తక్కువ సమయంలో ఇందరు అభ్యాసులు ఇక్కడకు రావడం తనను ఎంతో కదిలించినదని కూడా ఆయన అన్నారు. అటువంటి అద్భుతమైన రోజును ప్రసాదించినందుకు అభ్యాసులు సంపూర్ణమైన ఆనందము, కృతజ్ఞతలతో అక్కడినుండి వెళ్తుండడమే కాకుండా, ఎక్కువ సంఖ్యలో అక్కడకు ఆరోజును పంచుకోవడానికి వచ్చినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు కూడ తెలిపారు!



## ప్రతి ఒక్కరిలో నిబద్ధత పెంపొందడానికి ప్రార్ధనాత్మక సూచనలు

* *రాత్రి 9 గంటలకు విశ్వ ప్రార్ధన :- ప్రపంచంలో ఉన్న సోదరీసోదరులందరి హృదయాలలో ప్రేమ, భక్తి నింపబడుతున్నాయి, నిజమైన విశ్వాసం మరింత దృఢంగా మారుతోంది.*
* *సోదరీ సోదరులందరూ సరైన ఆలోచనా విధానం, సరైన అవగాహన, జీవితంలో నిజాయితీ అయిన మార్గాన్ని అవలంబించడం, ఇవన్నీ తమలో పెంపొందించుకుంటున్నారు.*
* *మన చుట్టూ ఉన్న ప్రతి వస్తువు కూడా భగవంతుని స్మరణలో లోతుగా లీనమై ఉన్నది.*
* *నిజంగా పరతత్వం కోసం పరితపిస్తున్న సోదరీసోదరులందరూ మహనీయుడైన మన ప్రియతమ మాస్టర్ పట్ల ఆకర్షితులవుతున్నారు. వారు ఆయన వైపు ఆకర్షింపబడుతున్నారు. మన మాస్టర్‌కు మనం ఈ విధంగా ప్రార్థిస్తాం : "మీ కృప వల్ల వాళ్ళందరూ లాభం పొందుదురుగాక"*

*జనవరి 30 మరియు 31 మన్రో ఆశ్రమంలో మాస్టారుగారి ప్రసంగం నుండి. పూర్తి ప్రసంగం లభించు చోటు :*
*http://www.sahajmarg.org/literature/online/speeches/newjersey-20150130*

## U.S లో బండారా

ఉత్తర అమెరికా అభ్యాసులందరూ జనవరి 23నుండి 25 వరకు, ఆధ్యాత్మిక గురువుగానూ, శ్రీరామచంద్రమిషన్ అధ్యక్షునిగాను నూతన పాత్రలో కమలేష్ జీ తో గడపడంతో అమితానందాన్ని పొందారు.

బసంతపంచమి సందర్భంగా అప్రయత్నంగా న్యూజెర్సీలో జరిగిన బండారాలో, ఖండమంతటి నుండి హాజరైన 1100మంది అభ్యాసులతో అది ఉత్తరఅమెరికా సమావేశంగా మారిపోయింది. ముఖ్యంగా 50వ ంది స్వచందసేవకులు గ్రూపుగా కలిసిమెలిసి అన్ని ఏర్పాట్లు చేశారు.

ఈ సమావేశం ఒక హోటల్లో జరిగింది. ఆ హోటల్ మూడురోజులుపాటు ఆశ్రమంగా మారిపోయింది. దానికున్న పెద్ద నాట్యశాల, ఒక విశాలమైన మరియు చాల తాత్వికమైన ధ్యానమందిరంగా మారిపోయింది. బయట ప్రాంతాల నుండి వచ్చిన అభ్యాసులందరితో పాటు కమలేష్ గారు కూడా అక్కడే ఉండిపోయారు.



శుక్రవారం సాయంత్రం 5 గంటల సత్సంగంతో సమావేశం ఆరంభమైంది. తదనంతరం కమలేష్ గారు వారి గురువుగారైన చారీజీగారి పిలుపు మేరకు మనఃపూర్వకమైన అభ్యాసపు ఆవశ్యకత గూర్చి హృదయానికి హత్తుకొనే ప్రసంగంచేసారు. చారీజీగారు ఆయన డైరీలలో చాలా నిష్కపటంగా, అభ్యాసీలు ముఖ్యంగా తమకు తాముగా పూర్తి నిజాయితితో ఉండాలని ఉద్బోధించారాని కమలేష్ గారు చెప్పారు. ప్రసంగం ముగింపులో అభ్యాసీలందర్నీ శుక్రవారం జరిగే సిట్టింగ్ కొరకు, రాత్రి 9గంటలకు తిరిగి సమావేశం కావలసిందిగా ఆహ్వానించారు. శనివారం ఉదయం బసంతపంచమి సందర్బంగా కమలేష్ జీ 7గం॥ 15 ని॥ కు టోరంటో ఆశ్రమ ప్రారంభోత్సవం చేసారు. స్కైప్ ద్వారా కెనడా మరియు జ. స ల నుండి టోరంటోకు విచ్చేసిన 200ల మంది అభ్యాసీల నుద్దేశించి ప్రసంగించారు. తదనంతరం అద్భుతమైన సిట్టింగ్ ఇచ్చారు.

ఉదయం 9గం॥ సత్సంగ్ తరువాత మరొక చిన్న ప్రసంగం చేశారు. లాలాజీగారి జీవితం మీద ఈ సంవత్సరంలో విడుదల కాబోయే కొత్త పుస్తకం యొక్క ముందస్తు నమోదులను నమోదుచేస్తూ, కమలేష్ గారు చాలా గంటలపాటు రిజిస్ట్రేషన్ డెస్క్ దగ్గర కూర్చొన్నారు. అభ్యాసులతో ఆర్ద్రమైన, సూటి అయిన, హాస్యోక్తమైన సంభాషణలు చేసారు. ఆ తరువాత ఆయన ఉత్తర అమెరికా నుండి వచ్చిన 150 మంది ప్రిఫెక్టులతో కలిసారు. మిషన్ లో కొన్నికొత్త మార్పులకు గురు పరంపర నుండి అనుమతి లభించిందని చెప్పారు. బ్రైటర్ వరల్డ్ నుండి ఈ మధ్య కాలంలో వచ్చిన సందేశాలు కూడా ఇదే సూచిస్తున్నాయి.





కాలానుగుణంగా వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకొని, ఆధ్యాత్మికతను అన్వేషించే వారిని సులభమార్గాల ద్వారా చేరుకోవలసిన అవసరం వుందని, ధ్యానం చేసి వారికై వారే మార్పును అనుభూతి చెందే విధంగా వారిని ప్రోత్సహించాలనీ చెప్పారు. హాజరైన ప్రిఫెక్టులందరికి సిట్టింగ్ ఇచ్చారు. తర్వాత 8pm కు కొత్త అభ్యాసులను కలిసారు. 9 గంటల సత్సంగంతో ఈరోజు ముగిసింది.

శనివారం ఉదయం సత్సంగం ముగిసిన తర్వాత కమలేష్ గారు ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించారు. నూతన గురువర్యులకు, ఆయన అభ్యాసులకు మధ్య, హృదయాంతరాల్లో ఉన్న బంధాన్ని అందరూ అనుభూతి చెందారు. అక్కడ ప్రేమ, హాస్యం, ఓర్పు, ఆనందం, అలాగే లోతైన అభ్యాసానికి మరియు అంతరత్వానికి నిబద్ధత, స్మరణ ద్వార మాస్టారు గారితో నిరంతర అనుసంధానం ఉన్నాయి. సమావేశం జరుగుతూ ఉండగానే చాలామంది అభ్యాసీలు కమలేష్ గారిలో నిజమైన చారిజీ ప్రతిబింబాన్ని చూశారు. అది ఎంతగానో వారి హృదయాన్నితాకి చలించి పోయారు. సమావేశం ముగిసేటప్పటికి వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. "వారిద్దరూ నిజంగా ఒకటే అని నా హృదయంలో అనుభూతి చెందాను", అని ఒక అభ్యాసి చెప్పారు .

అక్కడ నుండి బయలు దేరి కమలేష్ గారు ఆ ప్రాంత అభ్యాసులతో కలిసి దగ్గరలో ఉన్న మన్రో ఆశ్రమాన్ని దర్శించారు. అక్కడ వారికి సిట్టింగ్ ఇచ్చి, వారితో కలిసి భోజనం చేసి ఆయన తన ఇంటికి వెళ్ళారు.

## సహజ సందేశ్ సారాంశం

### 12వ తేదీ ఫిబ్రవరి 2015

న్యూజెర్సీ, యు.ఎస్.ఎ లో జరిగిన రెండు సమావేశాల సమయం మనందరికీ అద్భుత కాలం. ఒకటి జనవరి 23 నుండి 25 వరకు, రెండవది మార్చి1 నుండి 3 వరకు. రెండు సందర్భాలు చాల ప్రత్యేకమైనవి. నా తిరుగు ప్రయాణం జనవరి 27 నిర్ణయించబడింది. కానీ కొన్నిపనుల వలన వెళ్ళలేకపోయాను. అప్పుడు నేను ఫిబ్రవరి 4న బయలుదేరదాము అనుకొన్నా. ఫ్లూ వల్ల అదికూడా జరగలేదు.

అదృష్టవశాత్తూ నా ఆరోగ్యంలో తగినంత మెరుగుదలతో ఫిబ్రవరి 9 న బయలుదేరి, ఫిబ్రవరి 10 రాత్రికి మణపక్కం చేరాను.

న్యూజెర్సీలో రెండు సమావేశాలు జరిగిన సమయంలో, మన సాధన యొక్క చాల దృక్కోణాలను చర్చించగలిగాము. అవన్నీ ఇప్పుడు సహజ సందేశ్ ద్వార అందించబడుతున్నాయి. సిఫార్సు చేయబడిన ప్రార్ధనాత్మక సూచనలను అమలుపరచినట్లయితే మన సంలగ్నత తీవ్రతరమవుతుంది. ఈ ప్రార్ధనాత్మక సూచనలను ఎవరు అభినివేశంతో అంగీకరిస్తారో వారు నిశ్చితమైన అనుకూల మార్పులు పొందగలరని ఖచ్చితంగా చెప్పగలను.

ప్రస్తుతం బాబూజీ ఆశ్రమంలో మనకి ఇరవైఐదుమంది ISAW అభ్యర్దులు ఉన్నారు. వారంతా వారి వారి ప్రాంతాలలో ప్రిఫెక్టులుగా పనిచేయుటకు శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 15న ముగుస్తుంది. అంతేకాక దక్షిణాఫ్రికా నుండి 100మందికి పైగా వచ్చి ఉన్నారు . వారి కొరకు ఒక ప్రత్యేక కార్యక్రమం ఫిబ్రవరి 14 వరకు జరుగుతుంది.

ప్రియమైన మాస్టర్ గారి ప్రేమ మరియు ఆశీస్సుల కొరకు ప్రార్ధనలతో

కమలేష్ డి. పటేల్.



" ....అలా చివరకు ఒక చిన్న విషయాన్నీ మీతో ఏమి పంచుకోవాలనుకొంటున్నానంటే, తేలింది ఒకటే విషయం. ఒక వాహికని కలిగి ఉండు, మాస్టర్ తో ఒక సంబంధాన్ని కలిగి ఉండు. అంతే , మిగతా విషయాలన్నీ ఈ సంబంధానికి ఊతమిస్తూ, దృఢ పరుస్తాయి. ఇది కాకుండా ఇంకేదైనాగానీ నా కృషిని పలుచన చేస్తుంది, నా గురువుతో నా సంబంధాన్ని బలహీన పరుస్తుంది. నేను దాన్ని ఆపాలి, అదే జ్ఞానం, దీన్నీ గుర్తించటానికి నేను అన్ని విషయాలను చక్కగా విశ్లేషించగలగాలి"

–కమలేష్ జీ

2 ఫిబ్రవరి 2015, మన్రో ఆశ్రమం

శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

# పూజ్య లాలాజీ మహరాజ్ 142 వ జన్మదిన వార్షికోత్సవాలు

పూజ్య లాలాజీమహరాజ్ 142 వ జన్మ దిన వార్షికోత్సవం, భారత దేశం లోని, అన్ని ఆశ్రమాలలోమూదు రోజుల "బండార" గా జరుపుకున్నారు. ఈ శుభసందర్భాన్ని జరుపుకొనుటకు, చలిగా వున్నప్పటికీ, శీతాకాల ఉదయాన్నే, అనుబంధ కేంద్రాలనుండి అభ్యాసులు పెద్ద సంఖ్యలో దగ్గర్లోవున్న ఆశ్రమాలకు చేరుకున్నారు. ఈ రోజుల్లో, వివిధ కార్యక్రమాలతో ఆశ్రమాలన్నింటిలో సందడినెలకొంది. లాలాజీ మహరాజ్ జీవితం, వారి బోధనలు, సంభాషణా సూత్రాలు, శీలనిర్మాణం, అంతర్ శోధన, మొదలగు పలు అంశాల గురించి ప్రసంగాలు సాగినవి. లాలాజీ జీవితానికి సంబంధించిన లఘునాటికలు, నాట్యాలు, పాటల తో ఈ ఉత్సవంలో పిల్లలు మరియు యువత చురుకుగా పాల్గొని, కలకాలం గుర్తుండి పోయేవిధంగ ఉత్సవానికి శోభను చేకొర్చారు. మాస్టర్ల దివ్య కృపలో తరించుటకు ప్రతి ఒక్కరికి ఈ బండార ఒక అవకాశం. పలుకేంద్రాలనుండి ఎఖోస్ టీమ్ కు ఈ ఉత్సవానికి సంబంధించిన సమాచారం చేరింది. కొన్ని కేంద్రాలకు సంబంధించిన ఛాయాచిత్రాలను క్రింద పొందుపరిచాము.


అలహాబాద్


భువనేశ్వర్


జోధ్‌పూర్


ఈరోడ్


ఘజియాబాద్


కోల్‌కతా


జైపూర్


సోన్‌పేట్


పయ్యనూర్


ఖరగ్‌పూర్


హుబ్లీ


వదోదర


మీరట్


లక్నో


మధురై


ఢిల్లీ


తిరుప్పూర్

## యు –కనెక్ట్ కార్యక్రమాలు

2013, ఏప్రిల్ మాసంలో, యు–కనెక్ట్ కార్యక్రమాలు ప్రవేశపెట్టినప్పటి నుండి, వ్యక్తి వికాస కార్యక్రమాలు భారతదేశం మరియు ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. ఇటీవల ప్రవేశ పెట్టిన నూతన సూచనలు మరియు నైపుణ్యాల కారణంగా, మాస్టర్ గారి పనిలో భాగాస్వాములవ్వడం మరియు వాటిపట్ల శ్రద్ధ కనపరచడమన్నది బాగా విస్తరించుకున్నది.

ఇంకా విస్తరించుకునే అవకాశాల కారణంగా చాలా మార్పులు చోటుచేసుకుంటాయి. యు–కనెక్ట్ సమన్వయకర్తలను, సంధాన కర్తలను మరియు స్వచ్ఛంద సేవకులను ఎవరికి వారు తమ పరిజ్ఞానాన్ని, అధునీకరింపజేసుకోవాలని మేము కోరుతున్నాము.

యు–కనెక్ట్ నిర్వహణ సంస్థను ఆ ప్రాంతాలకు సంబంధించిన జోనల్ ఇంచార్జ్ మరియు సెంటర్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో పనిచేసే సమన్వయ కర్తలతో 15 ప్రాంతాలుగా విభజించబడ్డాయి. శిక్షణ మరియు నిరంతర పురోభివృద్ధి కొరకు మనప్రాకంలో కూడా యు–కనెక్ట్ ఆధారిత బృందాన్ని ఏర్పాటు చేసాము. ప్రస్తుతము ఈ సమాచారాన్ని అంతటిని హిందీలో అనువాదం చేస్తున్నాము, ఈ పనిలో పాల్గొనటానికి ఈ క్రింద దానితో అనుబంధమేర్పచుకోండి.

http://www.sahajmarg.org/resources/programs/uconnect

గత కొన్ని మాసాలలో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వాటిలోని కొన్ని ప్రధాన అంశాలను, ఈ దిగువన పొందుపరుస్తున్నాము.

**గుజరాత్** లోని **సూరత్** లో “యూక తర్సాడియ” విశ్వవిద్యాలయ మలిబ ప్రాంగణంలో మొదటి యు–కనెక్ట్ కార్యక్రమం మొదలుపెట్టి ఇప్పటికి రెండు సంవత్సరాలయింది. మొదటి వ్యక్తి వికాస కార్యక్రమము (SDP) 250 మంది విశ్వవిద్యాలయ అధ్యాపక సభ్యులకు నిర్వహించ బడింది. ఈ రోజుకు వందకు పైగా అధ్యాపకులను, క్రమపద్ధతిలో ధ్యాన సాధన చెయ్యడానికి ప్రవేశ పెట్టబడినారు. రమారమి నలభై యాభై మంది ఉపాధ్యాయులు, శనివారం సాయంకాలం గ్రూప్ మెడిటేషన్ కు హాజరైనారు. రెండు


సిలిగురి

సంవత్సరాల కాలంలో ఎనిమిది కళాశాలల్లో ఎస్.డి. కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సుమారు మూడు వందల యాభై విద్యార్థులు సహజమార్గంలో ప్రవేశ పెట్టబడ్డారు. వారం పనిదినాలలో చిన్న చిన్న బృందాలుగా విద్యార్థులకు సత్సంగ్‌లు నిర్వహించబడుతున్నాయి. యు–కనెక్ట్ నిర్వాహకులకవసరమైన ధ్యాన ప్రాంగణమేర్పాటుకు విశ్వవిద్యాలయం వారు వాగ్దానమిచ్చారు. దాని ఫలితంగా 17జనవరి, 2015 న ధ్యాన కేంద్రము లాంఛనంగా ప్రారంభించబడింది. అందులో ఒక గ్రంథాలయాన్ని కూడా అభ్యాసులు నిర్మించుకుంటున్నారు. సహజమార్గ హైరార్కి పబ్లికేషన్ ట్రస్ట్ వారు ఈ గ్రంథాలయానికి పుస్తకాలను విరాళంగా ఇచ్చారు.

**మహారాష్ట్ర** లోని **పూణే**లో; పూణే సివిల్ ఇంజనీరింగ్ భారత రైల్వే సంస్థ ప్రాంగణంలో, భారత రైల్వే ఆఫీసర్లకు జనవరి 1వ తారీఖున ప్రత్యేకమైన ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించబడింది. విలువలు, నైతిక ధర్మాలనుద్దేశించి, సోదరుడు హర్షల్ జవాలేగారు వర్క్ షాప్ నిర్వహించారు.

**మధ్యప్రదేశ్ విదిశ**లో జనవరి 18 న ప్రభుత్వ బాలికల కళాశాలలో, వ్యక్తివికాస కార్యక్రమాన్ని యు–కనెక్ట్ బృందం ప్రారంభించింది. వంద మంది విద్యార్థులు పది మంది ఉపాధ్యాయులు హాజరైనారు.

చండీఘడ్, హర్యాన, తమిళనాడు, ఇండోర్, రాజస్థాన్ మరియు సిక్కిం రాష్ట్రాలలో పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాలలో కూడా యు–కనెక్ట్ బోధన, శిక్షణా కార్యక్రమాలున్నాయి.



మలిబ


విదిష

## అఖిల భారత వ్యాసరచన కార్యక్రమం 2014

ఈ సంవత్సరం జరిగిన అఖిలభారత వ్యాసరచన కార్యక్రమం శ్రీ రామచంద్ర మిషన్, ఐక్యరాజ్య సమితి సమాచారకేంద్రం భారత్, భూటాన్, ఈ రెండు సంస్థల భాగస్వామ్యం లో గడచిన 10 సంవత్సరాల దృష్ట్యా, అంతర్జాతీయ యువత దినోత్సవముగా కూడా కొనియాడబడింది. మొదటి కేటగరీ (9–12 తరగతుల్లోని విద్యార్థులు) కి చెందిన వారికి, "నీపట్ల నీవు నిజాయతీగా ఉండుట అన్నింటికన్నా ముఖ్యం" – షేక్స్పియరన్న విషయం, రెండవ కేటగరీ (UG & PG తరగతులు) కి చెందిన విద్యార్థులకు ఇంచుమించు అలాంటి అర్థం కలిగి ఉన్న, సత్యసంధత మానవీయతకు మారుపేరు అన్న విషయం ఇవ్వబడింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులు ఈ అంశాలపై అధ్యయనం చేసి, పరిశోధించి, చర్చించి, తమ భావాలను స్వంతంగా వ్రాసి ఇవ్వవలెనన్న నియమం పొందుపరిచారు. శ్రీ రామచంద్ర మిషన్ ఎల్లప్పుడూ అన్ని విద్యాసంస్థలూ, వారి విద్యార్థులు తమ ఇష్టపూర్వకంగా పాల్గొనడాన్ని ఆశించి ప్రోత్సహించిందే కానీ, గణాంకాలపై ఎప్పుడూ దృష్టి సారించలేదు. అయినా, ఇందులో పాల్గొన్న విధ్యార్థుల సంఖ్య ప్రతీ సంవత్సరం పెరుగుతూవచ్చింది. ఈ సంవత్సరం మొదటి కేటగరీ లో 9,841 విద్యాలయాల నుండి 1,64,475 మంది విద్యార్థులు పాల్గొనగా, రెండవ కేటగరీ లో 2,016 ఉన్నత విద్యాసంస్థల నుండి 21,276 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మొట్టమొదటిసారిగా, రెండు కేటగరీలలో, మొదటి బహుమతులు తెలుగు భాషకే పరిమితమయ్యాయి. నంద్యాలలోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కు. దివ్య నిస్సి మొదటి కేటగరీ లోనూ, శ్రీకాకుళం లోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సు లో ఫైనల్ ఇయర్ M.B.B.S చదువుతున్న విద్యార్థి తాడి సుజోయ్ కిరణ్ రెండవ కేటగరీలోనూ విజేత ట్రోఫీలు దక్కించుకున్నారు.

విజేతల రెండు వ్యాసాలను సంస్థ వెబ్ సైటు www.sahajmarg.org/essay-event లో పొందుపరచడమైనది. ప్రతి సంవత్సరం చేస్తున్నట్లుగా విద్యార్థుల బహుమతి ప్రదానోత్సవం మిషన్ యొక్క ఆయా కేంద్రాల్లో వారి తల్లిదండ్రులు, అధ్యాపకుల సమక్షంలో నిర్వహించబడింది. ఆ విధంగా వారికి మిషన్ గురించి తెలుసుకునేందుకు ఒక అవకాశం చేకూర్చబడింది.


జోధ్‌పూర్


తిరుప్పూర్


పాలి


లక్నో


కోల్‌కతా


పాట్నా


తిరుచ్చిరాపల్లి


మైసూర్

# భారత దేశ వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమము


అలహాబాద్


బికనీర్


బిజ్నూర్



శ్రీ గంగానగర్



ఉజ్జయిని


ఔరంగాబాద్


పైథన్


కోవిల్పట్టి


బసవకల్యాణ్


వల్లియూర్


హుబ్లీ


అలువ


గుర్బర్గ



లాల్పనియ


మధురై


ఉత్తర పరవూర్


సీతాపూర్


పాలక్కాడ్


ముంబై


సిలిగురి


తిరుచందూర్



రాంచి





# యువత కార్యక్రమాలు

## విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

జనవరి పదిహేడయ తారీకున, యాభై మంది యువతకు విశాఖపట్నం కేంద్రం, 'గ్రోయింగ్ టుగెదర్' (కలిసి పురోగమిద్దాం) అనే అంశంపై, జోనల్ యూత్ సెమినార్ ను నిర్వహించింది. సో॥ ఆదినారాయణ గారు (ZIC AP1B) యువతను అహంకారానికి తావులేకుండా జీవించాలని సూచించారు. సేవ యొక్క ముఖ్యత్వాన్ని వివరిస్తూ, దాని ద్వారానే ప్రేమ పెంపొందుతుందని చెప్పారు. క్రమం తప్పకుండా సాధన చేసుకోవాలని ప్రోత్సహించారు.

కార్యక్రమంలో పాల్గొన్న యువతకు, కొన్ని ప్రసంగాలను, ప్రెజంటేషన్లను, కొన్ని విస్పర్ సందేశాలను వినిపించారు. తర్వాత, ఎ ారిని బృందాలుగా విభజించి, ఆసక్తికరమైన టీం–బిల్డింగ్ కార్యక్రవ ాన్ని నిర్వహించారు. ఏ బృందానికి చెందిన వారు, ఆ బృందంతో కలిసికట్టుగా పనిచేసి, ఇచ్చిన పనిని పూర్తిచేసారు. ఆ రోజు వర్ల్డ్ వైడ్ వెబినార్ ఉండటంతో, భోజనం తర్వాత మూడున్నర దాకా ఆ కార్యక్రమం నడిచింది. ప్రపంచం నలుమూలలా ఉన్న అభ్యాసులు, తమ ఉన్నతికి అవసరమైన లక్షణాలను ఏ విధంగా పెంపొందించుకుంటున్నారో తెలుపుతూ, ఈ కార్యక్రమం ఎంతో ఆసక్తిని రేకెత్తించింది. సాయంత్రం సత్సంగ్ తో కార్యక్రమం ముగిసింది. తర్వాత సో॥ సప్తముఖులుగారు, ఆరు నెలల తర్వాత జరగబోయే ఇంకొక యువత కార్యక్రమానికి మళ్ళీ అందరినీ ఆహ్వానించారు.

## హల్ద్వాని ఆశ్రమం, ఉత్తరాఖండ్

ఆ ప్రాంతానికి చెందిన ఎనభైరెండు మంది యువతీయువకులకు, 'ప్యూరిటి వీవ్స్ డెస్టినీ' అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఆశ్రమం అంతా చక్కగా అలంకరించారు. మంచి పండగ వాతావరణంలో సదస్సు ప్రారంభమైంది. ఇరవైనాలుగవ తారీకు సాయంత్రం ఆశ్రమంలో చలి మంట వేసుకుని అందరూ సరదాగా గడిపారు. ఇరవై అయిదవ తారీకు పొద్దున్న సో॥ బి.యస్.షాపాల్(జెడ్.ఐ.సి) ప్రసంగించారు. మధ్యాహ్నం భోజనం తర్వాత, ప్రఖ్యాత నేచర్ ఫొటోగ్రాఫర్, పర్వతారోహకుడు అయిన అనూప్ షా, హాబి వర్క్షాప్ ను నిర్వహించారు. ఏ పనిలోనైనా, చిత్తశుద్ధి, నిబద్ధత, ప్రేమ, లక్ష్యం పట్ల దృష్టి ఉండాలనే విషయాన్ని ఈ కార్యక్రమం తెలియజేసింది. శీలనిర్మాణం, రోజూవారి సాధనల పట్ల అంకితభావం, అలాగే పురోగమిస్తున్నకొద్దీ వివిధ మనస్తత్వాలలో వచ్చే రకరకాల మార్పుల గురించిన అవగాహన – ఇలా ఎన్నో విషయాలు ఈ సదస్సులో చర్చించారు. తర్వాత ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. అందులో ఆ ఆశ్రమ నిర్మాణం గురించిన వీడియో, కబీరు జీవితం పై ఒక నాటికను ప్రదర్శించారు. తర్వాత ముఖాముఖీ(ఇంటరాక్టివ్) కార్యక్రమం జరిగింది. జనవరి ఇరవై ఆరవ తారీకున, జండాను ఎగరవేసి, ముగింపు సందేశాన్ని, అలాగే చెయ్యబోయే కార్యక్రమాలకు సూచనలను, సలహాలను పంచుకోవటం జరిగింది.

## కర్ణాటక కోలార్ ఆశ్రమ సందర్శన

ఫిబ్రవరి ఎనిమిదవ తారీకున, బనశంకరి ఆశ్రమానికి చెందిన ఇరవై ఒక్క మంది యువతీయువకులు కోలార్ ఆశ్రమాన్ని సందర్శించారు. బెంగుళూరు నుండే కాక, కుప్పం నుండి కొంతమంది, కోలార్ ఆశ్రమానికి ప్రాతినిధ్యం వహిస్తూ, పది మంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక ఐస్ బ్రేకింగ్(ఇరు వర్గాలకు ఒకరికొకరు అలవాటవటానికి ఆడే) ఆట తర్వాత, వచ్చిన వారందరినీ గ్రూపులుగా విభజించి, మిషనుకు సంబంధించిన కొన్ని ప్రశ్నలతో ఒక క్రాస్ వర్డ్ పజిల్‌ను ఇవ్వటం జరిగింది. తర్వాత ఒక ఇన్ట్రోస్పెక్షన్ (అవలోకన) కార్యక్రమం జరిగింది. అందులో యువత లక్ష్యాన్ని గురించి ఆత్మావలోకనం చేసుకుని, అందుకు తగినట్లుగా నడతను సరిచేసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించేలా చేసారు. అదే కాక, ఈ మధ్యనే సో॥ కవ ులేష్ గారు సూచించిన నాలుగు సూచనలని ఏ విధంగా ఆచరణలో పెట్టాలనే దానిపై కొంత అవగాహనను కల్పించారు. తర్వాత ఒక ట్రెజర్ హంట్ నిర్వహించారు. సంస్థను గురించిన కొంత మౌళిక పరిజ్ఞానం ఉంటేనే అందులో నెగ్గుకురాగలిగేలా దాన్ని రూపొందించారు. కార్యక్రమం తర్వాత, భోజనంచేసి బెంగుళూరు నుండి వచ్చిన బృందం, ఆశ్రమంలో, అక్కడి అభ్యాసుల ఆతిథ్యంలో చక్కని సమయాన్ని గడిపినందుకు సంతోషిస్తూ, తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు.





## శీతాకాల శిబిరం, అహ్మదాబాద్, గుజరాత్

అహ్మదాబాద్ అడ్‌లజ్ యోగాశ్రమమంలో జనవరి 24–26 మధ్య పిల్లలకి శీతాకాల శిబిరం నిర్వహించారు. 24వ తేదీ స్వాగతోపన్యాసం తో శిబిరం మొదలయ్యింది. పిల్లలు "ఖుషి" ఆట ద్వారా తమని తాము పరిచయం చేసుకున్నారు. ఈ ఆట ద్వారా పిల్లలందరూ మనం ఇతరులకి ఆనందాన్ని పంచడం ద్వారా మనం ఆనందాన్ని పొందగలం అనే అంశాన్ని నేర్చుకున్నారు. అనంతరం పిల్లలకి ఉల్లి నాట్లు వేయడం నేర్పించారు, తదుపరి క్విజ్ కార్యక్రమం, సున్నిత అంశాల మీద శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. ఆత్మ రక్షణ, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు, ఆరోగ్యంగా ఉండటానికి సూచనలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి భోజనం తరువాత పిల్లలు చలిమంట చుట్టూ ఆడుతూ పాడూతూ ఆనందించారు. మరుసటి రోజు పిల్లలందరినీ విక్రమ్ సారాభాయ్ సామాజిక కేంద్రానికి తీసుకు వెళ్ళారు. సాయంత్రం ఆశ్రమానికి తిరిగి వచ్చిన తరువాత పిల్లలు కొన్ని ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జెండా వందనం, జాతీయ గీతాలాపన, దేశ భక్తి గీతాలు పాడుతూ ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. బహుమతి ప్రధాన కార్యక్రమం తరువాత మధ్యాహ్న భోజనాలతో శిబిరాన్ని ముగించారు. పిల్లలందరూ క్రొత్త అంశాలని నేర్చుకోవడంతో పాటు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. క్రొత్త మిత్రులని చేసుకున్నారు. అందరూ ఎంతో ఆనందించారు.

## వార్షికోత్సవం, కోల్‌కత

కోల్‌కతలోని బాబూజీ స్మారక ఆశ్రమాన్ని చారీజీ మహరాజ్ డిసెంబర్ 24, 2003 న ప్రారంభించారు. ఈ కేంద్రం వారు ఈ రోజుని చాలా సంవత్సరాలుగా తమ వార్షికోత్సవంగా జరుపుకుంటున్నారు. ఆ రోజంతా ఈ కేంద్రం వారందరూ ఆటలతో, ప్రత్యేకించి పిల్లలకి, ఎంతో ఆనందంగా గడుపుతారు. ఈ సంవత్సరం జనవరి 18వ తేదీ న ఈ కార్యక్రమం జరుపుకున్నారు.

సి.వై.సి కి చెందిన స్వయంసేవకులు ఈ కార్యక్రమం యొక్క ప్రణాళిక, నిర్వాహణ చేబట్టారు. అన్ని వయసుల వారికి సంబంధించి 32 అంశాలతో ఈ కార్యక్రమం రూపొందించారు. పిల్లలూ, యువకులూ పరుగులు పెడుతూ పోటీలు పడే ఆడే ఆటలని ఇష్టపడితే, పెద్ద వాళ్ళు పెద్దగా పరుగులు పెట్టనవసరం లేని ఆటలు ఇష్టపడ్డారు. ఈ కార్యక్రమంలో పొందు పరిచిన అంశాలన్నీ ఎంతో ఆలోచనతో అభ్యాసి తమ యొక్క సాధనలోని విలువలు, కావలసిన మంచి లక్షణాలు ఉండేలా రూపొందించారు. ఆ రోజంతా అందరూ ఆశ్రమంలో ఒక దివ్యమైన వాతావరణం లో ప్రేమాభిమానాలతో, సోదర భావంతో గడపడానికి, ప్రతి ఒక్కరూ తమ శక్తి కొద్దీ ఇతరులకి ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి అవకాశాన్ని ఇచ్చింది.

## మండల సమావేశం, హర్యాణ

ఫిబ్రవరి 8వ తేదీన సోనేపత్ ఆశ్రమంలో డII సత్య. యన్. మండల్ గారు (జోనల్ ఇన్‌చార్జి, 21వ జోన్) మండల సమావేశాన్ని నిర్వహించారు. హర్యాణ లోని 37 గురు ప్రశిక్షకులు, స్వయంసేవకులు, సమన్వయకర్తలు, సెంటర్ ఇన్‌చార్జులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జోనల్ ఇన్‌చార్జి, సనన్వయకర్తలు, ప్రత్యేకించి కొన్ని కేంద్రాలకి సంబంధించిన ప్రశిక్షకులు వారివారి ప్రాంతాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలకి సంబంధించిన స్థాయీ నివేదికలను సమర్పించారు. 2014 వ సంవత్సరం జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, కలిగిన ఆటంకాలు వంటి వివరాలు వారి నివేదికలో పొందుపరిచారు. పానిపట్, రోహ్‌తక్ కేంద్రాలలో ఆశ్రమాలు కట్టడానికి మాస్టర్ గారు అనుమతించారని తెలిసి అభ్యాసులందరూ ఎంతో ఆనందించారు. వారు ఎదుర్కొంటున్న ఆటంకాలని చర్చించి వాటిని అధిగమించడానికి తగిన ఏర్పాట్లు చేశారు. సమావేశంలో పాల్గొన్న మొత్తం 37 గురు గత సంవత్సరం జరిగిన కార్యక్రమాల మీద తమ అభిప్రాయాలని తెలియ జేశారు. అనంతరం మండలంలో జరుగుతున్న యూ కనెక్ట్ కార్యక్రమాల మీద క్లుప్త ప్రదర్శన ఇచ్చారు.



## సంక్షిప్త వార్తలు



### జైపూర్, తెలంగాణ

జనవరి 10, 11 తేదీలలో జైపూర్ ఆశ్రమంలో జరిగిన ఆత్మశోధన కార్యక్రమంలో 35గురు అభ్యాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గురుదేవుల దృక్పథాన్ని పంచుకోవడం, వారి ఆశయాన్ని నెరవేర్చడం వంటి అంశాలు పొందుపరిచారు. ఇటీవల కాలంలో మాస్టర్ గారు చేసిన ప్రసంగాలలోని ముఖ్యాంశాలు వివరించారు. నిర్వాహకులు నవంబర్ నెలలో మణప్పాకంలో జరిగిన అఖిల భారత యువజన సదస్సులో తమ అనుభవాలు, నేర్చుకున్న విషయాలు అందరితో పంచుకున్నారు.



### తిరుప్పూర్, తమిళనాడు

జనవరి 25వ తేదీన చెట్టీపాల్యం ఆశ్రమం లో దశ నియమాల మీద ఒక రోజు కార్యక్రమం హిందీ భాషలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 47 గురు అభ్యాసులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమాన్ని ఇంగ్లీషు భాషలో 26, 27 తేదీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుప్పూర్ షోలవందన్, బెంగుళూరు కేంద్రాల నుండీ 57 గురు అభ్యాసులు పాల్గొన్నారు. ప్రతి నియమాన్ని క్షుణ్ణంగా చర్చించారు. సాయంత్రం ప్రశ్నోత్తరాల కార్యక్రమం, అనుభవలు పంచుకోవడం నిర్వహించారు. మన దైనందిన జీవితం లో దశ నియమాల మీద కలిగే అనుమానాలను ఈ కార్యక్రమంలో నివృత్తి చేశారు.

### చిక్‌మగళూరు, కర్ణాటక

జనవరి 11, ఆదివారం నాడు చిక్‌మగళూర్ కేంద్రంలో అభ్యాసుల కుటుంబ సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లోని ఆటల పోటీలలో అభ్యాసులు, వారి కుటుంబ సభ్యులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు.



### గుల్బర్గా, ఉత్తర కర్ణాటక

జనవరి 13వ తేదీనాడు అప్పా పబ్లిక్ స్కూల్ లో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. సమాజంలో యువకుల నేటి స్థితి, దానిని ఉన్నతికి వారు చేయగలిగిన కార్యక్రమాల గురించి అవగాహన ఈ కార్యక్రమం ద్వారా కలిగించారు. డా॥గజేంద్ర సింహ్ (జోనల్ ఇన్‌చార్జ్, 4ఏ జోన్), సో॥శ్రీకాంత్ జోషీ గార్లని అతిథులుగా ఆహ్వానించారు. డా॥గజేంద్ర సింహ్ గారు, యువకులని తమ జీవితంలో అన్ని వేళలా తమ హృదయ స్పందన గమనించాలని, ఎందుకంటే ప్రేమకి, స్ఫూర్తికి హృదయం కేంద్ర బిందువని సూచించారు. ఈ కార్యక్రమంలో 200కి పైగా విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఓపెన్ హౌస్ కార్యక్రమాలు



**సిర్సి, ఉత్తర కర్ణాటక:** జనవరి 24 నాడు ఉద్యాన కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి 50 ఔత్సాహికులు పాల్గొనారు. 21 మంది తమ పరిచయ సిట్టింగ్ తీసుకున్నారు. జనవరి 26 తేదిన జరిగిన కార్యక్రమంలో పదహారుగురు ఔత్సాహికులు సాధన మొదలు పెట్టడానికి సిద్ధమయ్యారు.



**ఖరగ్‌పూర్, పశ్చిమ బెంగాల్:** జనవరి 25 న జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న అరవై మంది ఔత్సాహికుల్లో 30 మంది సాధన మొదలు పెట్టడానికి ఆసక్తి కనబరిచారు.

### విలువల విద్యా కార్యక్రమము

2014–15 విద్యా సంవత్సరంలో పునరుద్ధరించబడిన విలువల విద్యా కార్యక్రమము 8 కేంద్రాలలోని 15 పాఠశాలలలో S.H.P.T వారిచే ప్రారంభమైనది. తదుపరి సంవత్సరములో ఈ కార్యక్రమమును ఆరంభించుటకు చాలా కేంద్రాలు, పాఠశాలలు సిద్ధమవడంతో ఈ అనుభవం ఎంతో ప్రోత్సహించేలా ఉంది. వారందిచిన సమీక్షల ఆధారంగా పాఠ్య ప్రణాళిక మెరుగు పరుచబడుతుంది. పాల్గొన్న కేంద్రాలకు తగినంత శిక్షణ ఇవ్వబడుతుంది. మీ ప్రాంతంలో విలువల విద్యలో పాల్గొనాలనుకొన్నవారు, స్వయం సేవకులుగా పనిచేయాలనుకొంటున్నవారు http://www.sahajmarg.org/resources/programs/values-education ను సందర్శించగలరు.

### త్రిచి కేంద్రం, తమిళనాడు



2014–15 విద్యా సంవత్సరంలో శ్రీ శివానంద బాలాలయ పాఠశాలలో ఈ కార్యక్రమము 9, 10 తరగతుల విద్యార్థులకోసం నిర్వహించబడింది. అది 2014 జూన్ 3వ తేదీన పరిచయాత్మక సెషన్‌తో ప్రారంభించబడినది. ఇది ముఖ్యంగా కథలు, కార్యక్రమములు, వీడియో క్లిప్‌లపై ఆధారపడినది కావడంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తరగతులకు హాజరయ్యారు. ఆత్మపరిశీలన సెషన్స్ పిల్లల, ఫెసిలిటేటర్ల జీవన నైపుణ్యాలను చక్కగా అవగాహన చేసుకోవడంలో తోడ్పడ్డాయి. సౌశీల్య నిర్మాణంలో ఫెసిలిటేటర్లకు , పిల్లలతో గొప్ప అనుభవం కలిగింది, ఈ కార్యక్రమము 2015 ఫిబ్రవరి 7 వ తేదిన నిర్వహించబడింది, ఈ సెషన్ల తరువాత పిల్లలు, ఉపాధ్యాయులు అమితానందాన్ని పొంది, గుణాత్మకమైన మార్పును అనుభూతిని చెంది తదుపరి సంవత్సరంలో కూడా ఈ సబ్జెక్టును నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నారు.

## నూతన ప్రచురణల విడుదల




దశనియమములపై వ్యాఖ్యానము
బెంగాలీ




దశ నియమములపై వ్యాఖ్యానము &
రాజ యోగ ప్రభావము
రష్యన్ – ఆడియో బుక్




విష్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్
స్పానిష్ – ఆడియో బుక్

విష్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్
5 వ రివెలేషన్
ఫ్రెంచ్




### కాన్స్టెంట్ రిమెంబరెన్స్ – ఇంగ్లీష్

ఈ జనవరి ప్రచురణ మన మాస్టర్, చారీజీ వ
ుహారాజ్ గారి పని మరియు జీవిత విశేషాల జ్ఞాపకార్ధం వచ్చిన ప్రత్యేక ప్రచురణ. ఇంతకు వ
ుందున్న చందాదారులకు ఈ పత్రిక వస్తుంది, అంతేకాకుండా బుక్‌స్టాల్‌లో, కార్పస్ విభాగంలో అమ్మకానికి లభిస్తుంది.

### ప్రకటన

పూజ్య బాబూజీ మహరాజ్‌గారి జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 29 వ తేదీ నుండి, 2015 మే 1 వ తేదీ వరకు భారత దేశంలో ఉత్తర ప్రదేశ్‌లో గల లక్నోలో జరుగుతాయి.

మన పూజ్య గురువర్యులు చారీజీ మహరాజ్‌గారి జన్మదిన ఉత్సవములు, తిరువళ్ళూరు, తమిళనాడు లో 23 జులై నుంది 25 జులై 2015 వరకు జరుగుతాయి.

## లయ యోగాశ్రమము , వారణాసి, ఉత్తర ప్రదేశ్

## కాంతి కేంద్రము





1989 లో వారణాసిలో ఆదివారపు సత్సంగం ప్రారంభించబడింది. 1989 నుండి 2001 వరకు సత్సంగము నిర్వహించే ప్రదేశాలు ఆశ్రమ స్థలంలో తాత్కాలిక ధ్యాన మందిరం నిర్మించే వరకు మారుతూ ఉన్నాయి.

### ఆశ్రమ ఆవిర్భావము

2001 లో మాస్టర్ గారు డిల్లీ సందర్శనకు వచ్చినప్పుడు డా॥ ప్రసన్న కుమార్ (CIC) కు సారనాథ్‌లో ఆశ్రమము కోసం స్థలాన్ని అన్వేషించమని సూచించారు. 2001 జులై 5 వ తేదీన 5438 చ॥ అడుగుల కంటే ఎక్కువ స్థలం, అప్పటి అఎఅ డా॥ ప్రసన్న కుమార్ గారు శ్రీ రామచంద్ర మిషన్ పేరిట రిజిష్టర్ చేసారు. 2001 డిసెంబర్ 16వ తేదీన మాస్టర్ వారణాసిని సందర్శించి, ఆశ్రమానికి శంకుస్థాపన చేసి, తాత్కాలిక ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. 2005వ సంవత్సరంలో నూతన ధ్యాన మందిర నిర్మాణం కోసం తయారు చేసిన నమూనాను ఆమోదించి 2006 ఫిబ్రవరి 16వ తేదీన శంకుస్థాపన చేసారు.

ఆశ్రమం లేఔట్ ఆమోదం పొందడానికి, నిధుల సేకరణకు మరో 4 సంవత్సరములు పట్టింది. కొత్త ధ్యానమందిరపు నిర్మాణం U.S. బాజ్‌పాయ్ గారి అధ్యక్షతన 2009 నవంబర్ 2వ తేదీన ప్రారంభమైనది. శిఖరాన తామర పువ్వులో అష్టభుజి ఆకారంలోని ధ్యానమందిర నిర్మాణం 2011 మే లో పూర్తయింది. 2011 డిసెంబర్ 4వ తేదీన మాస్టర్ చెన్నై నుండి వీడియో లింక్ ద్వారా

> *"సహజ మార్గము ప్రేమతో కూడిన మార్గము. దీనిని మన ఆధ్యాత్మికోన్నతికై మనం ఉపయోగించుకొనవలెను. సహజ మార్గములో ద్వేషమునకు తావు లేదు"*
>
> – పార్ధసారధి రాజగోపాలాచారి
>
> 4 డిసెంబర్ 2011 , చెన్నై

ధ్యానమందిరమును ప్రారంభించి అంకితమెనర్చారు. ఈ ప్రత్యేక సందర్భమునకు సుమారు 1000 మంది అభ్యాసులు హాజరయ్యారు.

### కార్యక్రమములు

జోనల్ స్థాయి యువతా కార్యక్రమములు, VBSE వర్క్‌షాప్‌లు, GITP మొదలగు కార్యక్రమములు ఈ ఆశ్రమములో నిర్వహించబడుతున్నాయి. గత 10 సంవత్సరములుగా వ్యాసరచన కార్యక్రమము నిర్వహించబడుతున్నది.

ప్రస్తుతం ఈ కేంద్రములో 1,352 మంది అభ్యాసులున్నారు. సుమారు 325 మంది ఆదివారం సత్సంగములకు తప్పకుండా వస్తున్నారు.

ఆశ్రమములో భోజనశాల, మాస్టర్ గారి కార్యాలయపు గది / అతిధి విశ్రాంతి గది, గ్రంధాలయము, IT గది, అకౌంట్స్ కార్యాలయము, GITP శిక్షణా కార్యక్రమములు నిర్వహించు గది, ఆశ్రమ కార్యాలయము, ఉద్యానవనము, చిల్డ్రన్ సెంటర్ మరియు కేర్ టేకర్ గది మున్నగు వసతులన్నీ ఉన్నాయి.







To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2015 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. “Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.